# బడిబాటకు బ్రహ్మారథం..
# ప్రభుత్వ బడిపై పెరుగుతున్న నమ్మకం






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 9 జూన్ 2026 పేజీలు : 10

**రైతులకు దక్కని నల్లమట్టి.. ఇటుక బట్టీలపాలు!**

**కొండాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు.**

**కొండాపూర్ 'పెద్ద' చెరువులో.. పెద్ద ఎత్తున మట్టి దోపిడీ!**

**చెరువును మింగేస్తున్న మట్టి మాఫియా.. పట్టించుకోని అధికారులు!**

# గోరంత అనుమతి..
# కొండంత దందా!






సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. 'గోరంత అనుమతితో కొండంత దందా' సాగిస్తూ.. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తోంది. రైతుల పొలాలకు చేరాల్సిన నల్లమట్టిని.. ఇటుక బట్టీలకు తరలిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. అధికారులు నాలెడ్జ్ ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్వే నంబర్ 536 లో ఉన్న ఈ చెరువు నుంచి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అనుమతితో పరిమితంగా మట్టి తవ్వకాలు జరపాల్సి ఉంది. కానీ, ఇక్కడ సీన్ రివర్స్ అయింది. నిబంధనల ప్రకారం కేవలం ఒకటిన్నర (1.5) మీటరు లోతు వరకు మాత్రమే తవ్వకాలు చేయాలి. కానీ లాభాల కక్కుర్తితో ఏకంగా ఆరు మీటర్ల లోతు వరకు గోతులు తవ్వేస్తూ.. చెరువు ఉనికికే ప్రమాదం తెస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



## వెయ్యి మందికి మృగశిర కార్తి
# ఉచిత ఇంగువ పంపిణీ,,,

సాంప్రదాయ మందు క్రిమి రోగాలకు రామబాణం,,, గత 16 సంవత్సరాలుగా యువజ్యోతి అధినేత పంపిణీ,,,,,



# బడిబాటకు బ్రహ్మరథం.. ప్రభుత్వ బడిపై పెరుగుతున్న నమ్మకం








**బడిబాటతో ప్రభుత్వ పాఠశాల వైపు తల్లిదండ్రుల అడుగులు**

**ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడికి.. 9 మంది విద్యార్థుల చేరిక**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 08:** విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలో నడిపించాలనే లక్ష్యంతో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య నాయకత్వంలో ఉపాధ్యాయ బృందం గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించింది. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు సమయ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు, మా పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన, విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు మరియు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే అనేక కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సంక్షేమ పథకాల ద్వారా విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల నాణ్యమైన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు సంగీత శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న 9 మంది విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం విశేషం. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయినులు అర్చన, జయసుధ, శైలజ, రేణుకా దేవి మరియు సహకరించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# త్రిబుల్ ఆర్ రైతులు అధైర్యం చెందొద్దు






**నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లిస్తోంది**

**ఆర్డీఓ ను కలిసిన డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ ని సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కలిసి సదరు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలో రీజనల్ రింగ్ రోడ్(ఆర్ ఆర్ ఆర్ )భూములు కోల్పోతున్న రైతులు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్,ఆర్డీఓ లతో మాట్లాడి భూములు కోల్పోతున్న ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగే విధంగా మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుంద ని,హమాలీల కొరత వల్ల మాత్రమే ధాన్యం కొనుగో లు ఆలస్యం జరిగింద న్నారు . ప్రభుత్వం మీతోనే ఉంది. ఆందోళన అవసరం లేదు ప్రతి గింజా కొంటాం. అకాల వర్షాలకు తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులు రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించకుండా రైతులను రెచ్చగొట్టి అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, రషీద్, అజ్మత్, మోహన్ దాస్ గౌడ్, సర్పంచులు, నాయకుల కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో తూప్రాన్ మున్సిపాలిటీ కీలక అడుగు

**వ్యర్థాలకు శాశ్వత పరిష్కారం దిశగా బయో మైనింగ్ పనులు వేగవంతంమున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 08 :** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డు వద్ద కొనసాగుతున్న బయో మైనింగ్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో బయో మైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. పనుల పురోగతి, యంత్రాల వినియోగం, వ్యర్థాల శుద్ధి ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ సమత కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్, మధు, అలాగే మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**సర్పంచ్ ఆంజనేయులు**



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 08:** గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం తుక్కాపూర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ, తడి పొడి చెత్త తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఉప సర్పంచ్ రవీందర్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన







జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరిం చాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటు వంటి అలసత్వం ప్రదర్శిం చరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేం దుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ గఫార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు







జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో గల పిల్లి కొట్టాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిం డెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలోనిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు



సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాలు చౌరస్తాల వద్ద టి ఆర్ ఎస్ జెండాల గద్దెలు నిర్మాణం చేయడానికి అనుమతులు కోరిన టిఆర్ఎస్ నాయకుడు...



– టిఆర్ఎస్ నాయకుడు ఉట్ల రమేష్

**మనోహరాబాద్, జోన్ 08 (ప్రజా జ్యోతి)** మండలంలో పలు చౌరస్తాల వద్ద టిఆర్ఎస్ జండా ఆవిష్కరించేందుకు గద్దెలు నిర్మాణం చేయుట కోసం సోమవారం, ఎంపీడీవో కృష్ణమూర్తిని అనుమతులు కోరినట్లు ఉట్ల రమేష్ కోరినట్లు తెలిపారు. ఎంపీడీవో స్థానికులంగా స్పందిస్తూ అనుమతి పత్రం తీసు కున్నట్లు టిఆర్ఎస్ నాయకుడు రమేష్ తెలిపారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

సర్పంచ్ ఆంజనేయులు



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 08:** గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు పేర్కొన్నారు.సోమవారం తుక్కాపూర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ, తడి పొడి చెత్త తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఉప సర్పంచ్ రవీందర్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మృగశిర వేళ.. చేపల సందడి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**



వేసవి ముగింపు, వర్షాకాల ఆరంభానికి సూచిక అయిన మృగ శిర కార్తెను పురస్క రిం చుకొని పట్టణ కేంద్రంలో చేపల విక్రయాలు జోరుగా సాగాయి. ఈ కార్తె తొలిరోజున చేపలు తినడం ఆరోగ్యానికి మేలనే ఆనవాయితీతో ఉదయం నుంచే కొనుగోలుదారులు మార్కెట్కు పోటెత్తారు. పట్టణంలోని పీఆర్ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం ముఖద్వారం వరకు జాతీయ రహదారి పొడవునా తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. రకాలను బట్టి కిలో చేపల ధర 200ల నుండి 500ల వరకు పలికినా.. జనం పోటీపడి కొనుగోలు చేయడంతో విక్రయ కేంద్రాలన్నీ కిక్కిరిసిపోయాయి.

## శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలి

ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కొడిపల్లి ప్రజా జ్యోతి జూన్8** కొడిపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాన్ని వెంటనే సొంత భవనంలోకి మార్చాలని కొడిపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కొడిపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న గ్రంథాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీంతో గ్రంథాలయాన్ని వినియోగించే విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని . ఇది పాఠకులకు శ్రేయస్కరం కాదనిదాదాపు 15 సంవత్సరాల క్రితం మండల కార్యాలయ ఆవరణలో గ్రంథాలయం కోసం నిర్మించిన సొంత భవనం , భవనంలోకి గ్రంథాలయాన్ని వెంటనే తరలించాలని కోరారు. గ్రంథాలయం మార్పుతో కొడిపల్లి మాత్రమే కాకుండా పరిసర గ్రామాల విద్యార్థులు, యువత, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అధికారులు ఈ సమస్యను ప్రత్యేకంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకుని గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలని కృష్ణ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొడ శ్రీనివాస్ గుప్తా వార్డ్ మెంబర్ దేవేందర్ తో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి నియామకం



**హత్నూర 8 జూన్ (ప్రజాజ్యోతి)** మండల్ మధుర గ్రామానికి చెందిన కుమ్మరి బిక్షపతి యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియ మితులయ్యారు ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి అదేవిధంగా న ర్సా పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగిం చినందుకు పార్టీని మరింత అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి తెలిపారు.

# గ్రామ సభలతో సమస్యల పరిష్కారానికి ఆస్కారం







జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేం దుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం చేగుంట మండల కేంద్రంలోని గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ప్రతి గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 95 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా వ్యాప్తంగా 65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు**

**చెల్లింపులుజిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** జిల్లా లో ధాన్యం కొనుగోళ్లు 95 శాతం పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలుకేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, హమాలీలే ధాన్యం కొనుగోళ్లు నడుస్తున్న కేంద్రాల్లో ఉపయోగించా లని అధికారులను ఆదేశించారు.అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై శాఖ అధికారులు, వ్యవసాయ శాఖఅధి కారులు,ఆర్డీవోలు, తహశీల్దార్లు,ధాన్యం సేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విషయంలో రాజీ లేదు......

## అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు.....
## నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలి..
## తహసిల్దార్ నారాయణ ఏవో నాగం కృష్ణ...



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి.;** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పెద్ద శంకరంపేట మండల రైతు వేదికలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల తహసీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన, ప్యాకింగ్ మరియు లేబులింగ్ ఉన్న, గడువు ముగియని విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలతో పాటు తప్పనిసరిగా బిల్లు అందించాలని స్పష్టం చేశారు. ఎరువుల విక్రయాలు పీఓఎస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే అమ్మకాలను నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద స్టాక్ బోర్డులో ఎరువులు, విత్తనాల నిల్వలు, ధరల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అమ్మకాలు, నిల్వలను పరిశీలిస్తాయని డీలర్లకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ఐ నాగరాజు, ఏఈవో వినీత్, మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

# వెయ్యి మందికి మృగశిర కార్తి ఉచిత ఇంగువ పంపిణి,,,











**సాంప్రదాయ మందు క్రిమి రోగాలకు రామబాణం,,, గత 16 సంవత్సరాలుగా యువజ్యోతి అధినేత పంపిణీ,,,,,**

ప్రజా జ్యోతి రామయంపేట్ జూన్ 8 కాలానుగుణంగా ఏర్పడే వ్యాధులకు మన పూర్వీకులు అనేక రకాల నివారణ మార్గాలను సంప్రదాయంగా సామూహికంగా జరుపుకునే కట్టుబాట్లు అలవాట్లతో ఆరోగ్యంగా కొనసాగారు మన వంట ఇంటి సుగంధ ద్రవ్యాలు పదార్థాలతో సాంప్రదాయ వ్యాధులను నిర్మూలించి ఆరోగ్యంగా శతాధిక జీవనాన్ని గడిపారని మనకు చరిత్రలు అనుభవాలు తెలుపుతున్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే క్రిమిసంబంధ వ్యాధులకు మనవాళ్లు వేల సంవత్సరాల నుండి పదార్థాలను మృగశిర కార్తి మొదటనే అనేక పదార్థాలతో నివారణ ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఇంగువ ఒక వృక్షం వచ్చే ఒక అద్భుత ఆయుర్వేద పదార్థం అప్పుడు ప్రతిరోజు వంటకాలలో వాడుకునే వారు కాబట్టి యాంటీబటిగా పనిచేసేది కానీ ఇప్పుడు ఇంగువ అంటే ఎవరికీ కూడా తెలవకపోవడం విచారకరం మృగశిర కార్తి వర్షాకాల రోగాల నుండి కాపాడుకోవడానికి ఇంగువను ఒక రక్షణ వ్యవస్థగా బెల్లంతో కలిపి ఈ రోజు తీసుకుంటే సంవత్సరం అంతా క్రిమి రోగాలు జలుబు దగ్గులు కడుపునొప్పులు రావని ఆయుర్వేద గ్రంథం తెలుపుతున్నది. దీనిని యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ నుండి 16 సంవత్సరాలుగా ఉచితంగా పట్టణ ప్రజలకు మృగ శిర కార్తి సందర్భంగా ఇవ్వడం జరుగుతున్నది ఈ సంవత్సరం ఉదయం 6 గంటల నుండి గాంధీ విగ్రహం వద్ద వెయ్యి మందికి ఇంగువ బెల్లం అందజేసినట్లు యువ జ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు ఇంగువతో పాటు మన శరీరంలో ఉష్ణోగ్రతలను పెంచి వచ్చే వర్షాకాలన్ని ఎదుర్కోవడానికి ఎదుర్కోవడానికి మిరియాలు సొంటి దాల్చిన చెక్క వ జా పుదీనా పువ్వు పచ్చ కర్పూరం మెంతులపూడి జీలకర్ర పొడి తో కలిపి అందించడం జరిగిందని ఆయన తెలిపారు

# పట్టణ ప్రజలు సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

**మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ , కమిషనర్ నవీన్**




**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 08:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగముగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా సోమవారం మెదక్ పట్టణంలోని వార్డు నెంబర్లు 07, 08, 09, 12, 20, 25, 26, 30 & 31 వార్డులలో వార్డు సభలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇందులో, మున్సిపాలిటీ చేపట్టుచున్న వివిధ కార్యక్రమాలు అనగా ఘణ వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంటి వద్ద మరియు వివిధ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు, మురికి కాలువలను పూడిక తీయుట మరియు మురికి కాలువల శుభ్రత, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించుట, వివిధ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూచుట, పట్టణంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించుట, రోడ్లను మరియు వీధి దీపాలను మెయింటెనెన్స్ చేయుట, మొక్కలు నాటుట, పర్యావరణ పరిరక్షణ గురించి తీసుకోనున్న చర్యలు, వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు మరియు మున్సిపాలిటీ నుండి చేపట్టనున్న వివిధ ఇతర కార్యక్రమాల గురించి వార్డు సభలలో ప్రజలకు వివరించడం జరిగినది. ప్రజలు వార్డులలో గల వివిధ సమస్యల గురించి తెలిపినారు. ఈ వార్డు సభలకు చైర్ పర్సన్ శ్రీమతి. కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ వై నవీన్ ,మాజీ చైర్మన్ చంద్ర పాల్,సంబంధిత వార్డుల వార్డు అధికారులు మరియు మున్సిపల్ ఇతర సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మృగశిర సందర్భంగాగ్రామ దేవతలకు బోనాలు,



**రామాయం పేటప్రజాజ్యోతి జూన్ 8..,**రామాయంపేట పట్టణం లో గ్రామదేవతలకు ఘనంగా మృగశిర కార్తి సందర్భంగా రైతులు అన్ని వర్గాల వారు బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు వర్షాకాలం మొదటి కార్తి మృగశిర ఆగమనానికి సూచనగా గ్రామదేవతలను పూజించడం వర్షాలు పడడానికి ఎటువంటి కాపాడే అమ్మవార్లను ఘనంగా పూజించడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా పట్టణంలోని మల్లెచెరువు మైసమ్మ దేవతకు పెద్ద ఎత్తున బోనాలు ప్రదక్షణ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి పూజలు నిర్వహించి బలులు సమర్పించారు పట్టణంలోని ఎస్సీ కాలనీ ముత్యాలమ్మ తల్లికి కూడా బోనాలు ప్రదక్షణ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి తొట్టెల సమర్పించిన జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాడి నారాయణ చాకలి కిషన్ మల్లేశం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గావు సురేందర్ వడ్డే స్వామి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# "చదువుకు సీటు లేదు.. ఉద్యోగానికి ఛాన్స్ లేదు.. ఇక మాలలు ఏం చేయాలి"

## "జనాభా పెరిగింది.. వాటా తరిగిందా ఇదేం శాస్త్రం"

## "మా వాటా ఎక్కడ? మా బతుకులు ఎటు" - మాలల ఆక్రందన

**మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గార్లపల్లి మల్లేశం**



అల్లాదుర్గం.. రోస్టర్ విధానం జనాభా లెక్కలతో శాస్త్రీయంగా లేని ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జిల్లా ఉపాధ్యక్షులు గార్లపల్లి మల్లేశం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల సామాజిక వర్గాన్ని అన్ని రంగాలలో అణిచివేసే ప్రయత్నం జరుగుతుందని ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పలు ఉద్యోగ నోటిఫికేషన్ల లో మాల సామాజిక వర్గానికి చెందిన 26 కులాల వారికి అవకాశాలు లేకపోవడం, విద్యార్థులకు సీట్లు తగ్గడం, ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న విడుదలైన డిప్యూటీ ఈవో నోటిఫికేషన్లు లో మొత్తం 24 పోస్టులకు గాను ఎస్సీ గ్రూప్ 3 కేటగిరికి ఒక పోస్ట్ కూడా దక్కకపోవడానికి మాల మహానాడు తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మాల సామాజిక వర్గ జనాభా 18 లక్షల పైన ఉందని 15 సంవత్సరాల అనంతరం జనాభా సహాయ వృద్ధిని పరిగణలోకి తీసుకుంటే 25 లక్షలకు పైన ఉంటుందన్నారు. 2026 లెక్కల్లో మాల సమాజాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపడం అన్యాయమన్నారు. రాను రాను ఇదేవిధంగా కొనసాగితే మాలల జీవితాలు చీకటమయం అవుతాయని, ఈ విధానాలపై మాలలు సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు





**రేగోడ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా**

**ప్రజా జ్యోతి రేగోడ్ మే 08:-**గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని రేగోడ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటిపై ప్రతిజ్ఞ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య, ఇంచార్జి ఎంపీడీఓ గంగాధర్, ఆర్ఐ శరణప్ప, మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీదర్ గుప్తా, ఫాజిల్, ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, నాయకులు చిద్రే కృష్ణ, హామీదొద్దిన్, కె. ప్రభాకర్, చక్రపాణి, వడ్డేపల్లి శివ కుమార్, వెన్నెల రాజు, గొల్ల భాస్కర్, దశరత్, ఏ. సంగమేశ్వర్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంబించాలి

**కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ ఎం ప్రతాపరెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 08:** కృషి విజ్ఞాన కేంద్రం తునికి మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలోమండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే భూమిలో సేంద్రియ కార్బన్ పెంపొందించడం మరియుపెంపొందించడానికి పాటించవలసిన పద్ధతుల పైన కూడా రైతు సోదరులకు తెలియజేయ డం జరిగింది. మరియు మట్టి నమూనా సేకరణ విధానం అలాగే మట్టి నమూనా పరీక్ష వల్ల కలిగే లాభాల గురించి కూడా రైతులకు వివరించడం జరిగింది అలాగే రైతు సోదరులకు పంట మార్పిడిలో భాగంగా యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యపు పంటలు సాగు చేయవలసిందిగా సూచించారు.మరియు చివరిగా జీవన ఎరువులను వాడకం గురించి కూడా రైతు సోదరులకు తెలియచేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్ డి నల్కర్ , కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ ఎం ప్రతాపరెడ్డి , డాక్టర్ బాలకృష్ణ , సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సంజనా రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త ఐఐఎంఆర్, డాక్టర్ అనురాధ , సీనియర్ శాస్త్రవేత్త ఐఐఎంఆర్, మండల వ్యవసాయ అధికారి శ్వేత మరియు గ్రామ సర్పంచ్ లతాశ్రీ చంద్ర శేఖర్ రెడ్డి, అలాగే రైతు సోదరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధ గ్రామంగా జగిర్యాల పంచాయతీ



**ప్రజా జ్యోతి (జూన్ 8):** రేగోడు మండలంలోని జగిర్యాల గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ర్యాకల వీరమ్మ ఆధ్వర్యంలో మద్యపాన నిషేధం కోరుతూ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,సంపూర్ణ మద్దతు తెలిపి తీర్మానించడం జరిగింది.గ్రామ పంచాయతీ తీర్మానం వ్యతిరేకించి మద్యం అమ్మితే 10,000/- జరిమాన మరియు విక్రయిస్తున్న వారిని పట్టించినందుకు 5000/- బహుమానం అందించడం జరుగుతుంది. ఈ తీర్మానంలో రేగోడ్ మండల ఎస్ ఐ పోచయ్య, పోలీస్ సిబ్బంది,గ్రామ ఉపసర్పంచ్ బోయిని రమేష్ ముదిరాజ్, వార్డు మెంబర్లుపంచాయతీ కార్యదర్శి పాషా, ప్రధానోపాధ్యాయులు రవీందర్, మాజీ సర్పంచ్ పంపాటి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత,అంగన్వాడీ టీచర్ అంతరం లక్ష్మీ, ఎ ఎన్ ఎం ఇంద్ర సిస్టర్, ఆశ వర్కర్ పూనమ్మ,గ్రామ పెద్దలు మహిళలు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం.. యువకుల దుర్మరణం

కౌడిపల్లి గ్రామ శివారు బట్టమ్మ ఆలయం వద్ద ఘటన





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్8వ** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం రాత్రి కౌడిపల్లి గ్రామ శివారు బట్టమ్మ ఆలయ అటవీ ప్రాంతంలో జరిగింది ఎస్ఐ అమరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన చంద్రకాంత్ 30 సం,, మెదక్ లో ఉంటున్న తన సోదరి నీ చూడడానికి చంద్రకాంత్ స్నేహితుడు అభిషేక్ 30 సం,, తో కలిసి సాయంత్రం ఏడు గంటలకు ఇంటి నుండి బయలుదేరాడు రాత్రి కౌడిపల్లి గ్రామ శివారు బట్టమ్మ ఆలయం అటవీ ప్రాంతం చేరుకోగానే మెదక్ నుండి నర్సాపూర్ వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి ఘటన స్థలంలోనే అభిషేక్ మృతిచెందగా కొన ఊపిరితో ఉన్న చంద్రకాంత్ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడు చంద్రకాంత్ సోదరుడు వరప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమరేందర్ రెడ్డి తెలిపారు.

## విత్తనాలు, ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు:**

**సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ**



**రాయికోడ్ జూన్ 8 (ప్రజా జ్యోతి):** మండల పరిధి లోని విత్తనా లు, ఎరు వులు, పురు గు మందుల దు కా ణాలను సోమ వా రం సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సారిక ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ షాపులతో పాటు గోదాములను సందర్శించి రికార్డులు, నిల్వలు, స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారా యణ మాట్లాడుతూ.. ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయిం చిన ధరలకే ఎరువులు, విత్తనాలు అందించాలని సూచిం చారు. మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ.. ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఎరువుల నిల్వల వివరాలను ప్రజలకు కనిపించే విధంగా ప్రద ర్శించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని, రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను తప్పనిసరిగా తీసుకుని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను పాటించని డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# “హైకోర్టు ఓడింది.. రాజకీయ ఒత్తిడి గెలిచింది”

### “న్యాయం చెప్పిన కోర్టు.. అన్యాయం చేస్తున్న అధికారి”

### “కోర్టు తీర్పుకు కళ్లెం.. కలెక్టర్ మాటకు చెవిటితనం”

### “హైకోర్టు ఆదేశం ఎం ఏడీ ఆటలు – గెలిచేదెవరు?”





**అల్లాదుర్గం జూన్ 08 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. చేపలు పట్టడానికి హైకోర్టు తీర్పు చెప్పిన, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన మెదక్ జిల్లా ఇన్చార్జి మత్స్యశాఖ అసిస్టెంట్ ఏడి ఫిషరీస్ అనుమతులు ఇవ్వడం లేదని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో మండల పరిధిలోని గడి పెద్దాపూర్ మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పెద్ద చెరువులో చేపలు పట్టే హక్కు దశాబ్దాలుగా తమ సొసైటీ కి కొనసాగుతుందని, కానీ పక్క గ్రామమైన కంసాన్పల్లి వారు ఇదే చెరువు పై తమకు కూడా హక్కు ఉందని చెబుతున్నారని ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు. దీనిపై గత కొన్ని రోజుల క్రితం హైకోర్టు ను ఆశ్రయించడంతో తమకు అనుకూలంగా తీర్పు కూడా వచ్చిందని, హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ వెంటనే పెద్ద చెరువులో చేపలు పట్టాలని తమకు చెప్పి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తమకు చేపలు పట్టడానికి అనుమతులు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. సంబంధిత మత్స్యశాఖ అధికారులు కొందరు తప్పుడు రిపోర్టులు సృష్టించి, తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ చెరువు పై పూర్తి హక్కు తమ గ్రామానికి ఉందని వారు పేర్కొన్నారు. తమ గ్రామ సొసైటీ నుండి 45 కుటుంబాలు చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్నామని తమ పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. హైకోర్టు ఆదేశాలను మత్స్యశాఖ ఏడి వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ సమస్య పరిష్కారానికి పోలీసు అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. వీరి న్యాయమైన హక్కులకు అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘశీ అధ్యక్షులు బ్రహ్మం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గడి పెద్దాపూర్ మత్స్యశాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో సమస్యల వెల్లడి

**కలుషిత తాగునీరు, నీటి సరఫరా అంతరాయం, వంతెన నిర్మాణంపై గ్రామస్తుల వినతి**



**రాయికోడ్ జూన్ 8 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని యూసుఫ్‌పూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యలపై గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రధానంగా మిషన్ భగీరథ తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీరు కలుషితంగా వస్తోందని, తాగడానికి అనువుగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీటి నాణ్యతను వెంటనే పరిశీలించి శుద్ధమైన తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని పలు కాలనీలకు సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని, కొన్ని ప్రాంతాల్లో రోజులు గడిచినా నీరు అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి నిరంతరాయంగా తాగునీరు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో మరో ప్రధాన సమస్యగా వాగుపై వంతెన నిర్మాణ అంశం చర్చకు వచ్చింది. గ్రామ సమీపంలోని వాగు మీదుగా రాకపోకలు సాగుతున్నప్పటికీ వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో వాగు పొంగిపొర్లి రహదారిపైకి నీరు చేరుతోందని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల భారీ వర్షాల సమయంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో రహదారిపై నీరు చేరి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినప్పటికీ ఇప్పటివరకు వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామసభలో హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆశాజ్యోతి, ఆర్డబ్ల్యూ ఏఈ సాయి ప్రణీత్, డాక్టర్ నవనీత్, మిషన్ భగీరథ ఏఈ అనిల్, ఏఈఓ నికిలేష్, గ్రామపంచాయతీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:







**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి**

**గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్8** ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చేసి చూపిస్తోందని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం" లో భాగంగా గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, డీఎల్పీఓ సాయిబాబా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ సాయిబాబా మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం, చెత్త నిర్వహణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతలో ముందుండే గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది తమ రాజకీయ ఉనికిని చాటుకునేందుకు రైతుల పేరుతో ఆందోళనలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు నిరాశకు గురయ్యారని, ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గ్రంథాలయాల పనితీరును మెరుగుపరిచినట్లు వెల్లడించారు. గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని, ఈ వేసవిలో ఒక్క ట్యాంకర్ కూడా వినియోగించకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా అందించామని గుర్తుచేశారు. గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీఓ రామారావు, ఎఫ్ఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి నాగేష్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండలంలో నాలుగు ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు సిబ్బంది నియామకాలకు నోటిఫికేషన్



**రాయికోడ్ జూన్ 8 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో కొత్తగా మంజూరైన నాలుగు ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో సిబ్బంది నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంఈఓ నర్సిములు తెలిపారు. రాయికోడ్, హొల్గెర, సింగీతం, హస్నాబాద్ గ్రామాల్లో ఈ ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. ప్రతి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు (టీచర్) మరియు ఒక ఆయా చొప్పున నియమించనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 9, 2026 నుంచి జూన్ 13, 2026 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.అందిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హులైన అభ్యర్థులను జిల్లా స్థాయి అధికారులు ఎంపిక చేయనున్నారని తెలిపారు. సంబంధిత అర్హతలు, దరఖాస్తు విధానం మరియు ఇతర వివరాల కోసం అభ్యర్థులు మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మండలానికి 4 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరు. రాయికోడ్, హొల్గెర, సింగీతం, హస్నాబాద్ ప్రతి పాఠశాలకు 1 టీచర్, 1 ఆయా నియామకం దరఖాస్తుల స్వీకరణ 09-06-2026 నుండి 13-06-2026 వరకు జిల్లా అధికారులు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు.

## హైదరాబాద్ - ముంబై బుల్లెట్ ట్రైన్ అలైన్ మెంట్ మార్పు

**పై జహీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల అభ్యంతరం**





**జహీరాబాద్, జూన్ 08(ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం ఎస్వీ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న జహీరా బాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ,కి బిఆర్ఎస్ పట్టణ కౌన్సిలర్లు ప్రజల తరపున వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ మాట్లాడుతూ... జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ 12 వేల ఎకరాల్లో నిమ్జ్ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్న తరుణంలో, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ఎంతో అవసరం అని అన్నారు. గతంలో హైదరాబాద్ – ముంబై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో జహీరాబాద్ ను ఒక స్టేషన్‌గా పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, తాజాగా సిద్ధం చేసిన డీపీఆర్‌లో మార్పులు చేసి, ఆ మార్గాన్ని వికారాబాద్ మీదుగా మళ్లించడం జరిగింది. ఇది స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని, నిరాశను కలిగిస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి, స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, మీరు చొరవ తీసుకుని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, సంబంధిత ఉన్నతాధి కారులతో చర్చలు జరపాలని కోరారు. హైదరాబాద్ –ముంబై బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని తిరిగి సమీక్షించి, జహీరాబాద్ మీదుగా వెళ్లేలా, ఇక్కడ ఆధునిక ఒక స్టేషన్‌ను ఏర్పాటు చేసేలా డీపీఆర్‌లో తగిన మార్పులు చేయించవలసిందిగా సవినయంగా కోరుతున్నామన్నారు..మన ప్రాంత అభివృద్ధి కోసం మీరు ఈ విషయంలో తక్షణమే స్పందిస్తారని కౌన్సిలర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కౌన్సిలర్లు తంజీం ,ప్రేమలత శంకర్ రెడ్డి, పెద్దబాయి మైపాల్, పర్వీన్ యాకూబ్, పర్వీన్ బేగం అబ్దుల్లా, మజ్జిగ సుజిత విశ్వేశ్వర్, గౌస్ ఉద్దీన్ గౌరీ, పాండు ముదిరాజ్, జాకీర్ ,జాహీద్, విజయ రాజు, దీపక్, తదితరులు పాల్గొన్నారు..

## కోతుల బెడదకు మున్సిపాలిటీ చెక్

**పట్టణంలో బోన్ల ఏర్పాటు.. అడవుల్లోకి తరలింపు**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలో కోతుల సమస్య నివారణకు మున్సిపల్ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. ఇటీవల సర్వసభ్య సమావేశంలో చేసిన ఏకగ్రీవ తీర్మానం మేరకు సోమవారం నుంచి బోన్ల సాయంతో కోతులను పట్టే ప్రక్రియను ప్రారంభించారు. తొలి విడతగా నీటిపారుదల శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బోన్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మి, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు పరిశీలించారు. పట్టణంలోని వార్డుల్లో బోన్లకు చిక్కిన కోతులను దూర ప్రాంతాల్లోని అడవుల్లో వదిలిపెట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ తెలిపారు.

## దేవునిపల్లిలో హైమాస్ లైట్ల ప్రారంభం సర్పంచ్ గోపాల్ రెడ్డి



**కల్హే ర్. 8.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను గ్రామ సర్పంచ్ గోపాలరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు మౌలిక వసతుల మెరుగుదలకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్, హుస్సేన్, దుర్గయ్య, నారాయణతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. హైమాస్ లైట్ల ఏర్పాటు ద్వారా గ్రామ వీధులు మరింత ప్రకాశవంతంగా మారనున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో వెలుగుల సదుపాయం మెరుగుపడటంతో ప్రజలకు రాత్రి వేళల్లో ప్రయాణం సులభతరం అవుతుందని వారు పేర్కొన్నారు.

## నిజాంపేట: మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నగరంలో చేప ప్రసాదం పంపిణీ



**కల్హే ర్. 8. జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ సమీపంలో ఉన్న నిజాంపేట్ లో ప్రసిద్ధ చేప మందు కార్యక్రమం నిర్వహించారు. శ్వాసకోశ సంబంధమైన సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా సంప్రదాయ పద్ధతిలో చేప ప్రసాదం అందజేశారు. నిజాంపేటతో పాటు సమీప గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. నిర్వాహకులు తీసుకున్న ప్రత్యేక ఏర్పాటు---పాలిటికల్ ప్రక్రియలు, శ్రేణుల వేర్పాటు, శాంతియుత క్రౌడ్ కంట్రోల్ ---కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా జరిపేలా చేసింది. ప్రసాదం స్వీకరించిన అనేక మంది ఈ చర్యకు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఖేడ్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం





**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 8:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 6, 7, 10, 13, 14, 15వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ మున్సిపాలిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జీపీవీ వ్యాక్సిన్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు మున్సిపల్ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, డీఎస్పీ వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు బి. రాజు, మహేష్ చౌహాన్, షారుఖాన్, సుబుర్, మైతాబ్, వివేకానంద, విజయ్ బుజ్జి, నజీబ్, లక్ష్మణ్, కో-ఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహిద్, , ఎస్సై శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మారుతీరావు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# ఖేడ్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 8:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 6, 7, 10, 13, 14, 15వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ మున్సిపాలిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జీపీవీ వ్యాక్సిన్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు మున్సిపల్ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, డీఎస్పీ వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు బి. రాజు, మహేష్ చౌహాన్, షారుఖాన్, సుబుర్, మైతాబ్, వివేకానంద, విజయ్ బుజ్జి, నజీబ్, లక్ష్మణ్, కో-ఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహిద్, , ఎస్సై శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మారుతీరావు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14-15 ఏళ్ల
# బాలికలందరూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి





ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :జూన్ 08:- గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరూ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనదని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు, భయాందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి బాలికకు మిషన్ మోడ్‌లో వ్యాక్సినేషన్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఈ వ్యాక్సిన్ ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు టీవీవీపీ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 12,635 మంది బాలికలు ఉండగా, ఇప్పటివరకు 2,786 మంది మాత్రమే హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. మిగిలిన అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందేలా విద్యాశాఖ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి, వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాలిక ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

# బడిబాటలో జోష్.. ప్రభుత్వ బడుల వైపు అడుగులు





**పిల్లల చేరికలపై గ్రామస్తులకు అవగాహన**

**ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించిన ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు**

**జహీరాబాద్, జూన్ 08(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని గురుజువాడ గ్రామంలో బడిబాట కార్యక్రమం లో భాగంగా గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు తదితర సౌకర్యాల గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేస్తూ ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. అలాగే పనికి ఆహార పథకం ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలియ జేస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ యాదయ్య, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలి

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నెమలికొండ వేణుమాధవ్ వినతిపత్రం**



**ప్రజా జ్యోతి, జూన్ 8:** ముంబై--హైదరాబాద్ హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టులో పాత డిపిఆర్ లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ కోరారు. ఈ మేరకు సోమవారం సదాశివపేటలోని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ, ఈ అంశం పై తన వంతు గొంతుక వినిపిస్తానని, హై స్పీడ్ రైల్ జిల్లా ప్రజల హక్కు అని ప్రభాకర్ పేర్కొన్నారని తెలిపారు.పి ఎం ఓ కార్యాలయానికి మెయిల్ ద్వారా విషయం తెలియజేస్తానని చెప్పారాన్నారు. జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ కేవలం జహీరాబాద్ ప్రాంతానికే కాకుండా మొత్తం సంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. ముఖ్యంగా జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, నారాయణఖేడ్ ప్రాంతాల పారిశ్రామిక, వాణిజ్య మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ స్టేషన్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. జహీరాబాద్‌లోని నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ వంటి ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులకు హైస్పీడ్ రైల్ స్టేషన్ ద్వారా మరింత పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని అన్నారు. అలాగే జహీరాబాద్--సదాశివపేట--సంగారెడ్డి ఎకనామిక్ కారిడార్ అభివృద్ధి చెందడంతో జిల్లా ఆర్థిక ప్రగతి మరింత వేగవంతమవుతుందని వివరించారు. హైదరాబాద్‌కు ప్రత్యామ్నా య వృద్ధి కేంద్రంగా సంగారెడ్డి జిల్లా ఎదగడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, రైతులకు, వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అనంత రం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ మరియు నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి ఎల్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, పాత డిపిఆర్ లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను వేణుమాధవ్ కోరారు. మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, రాము బెస్త, నర్సింహా ముదిరాజ్ ఇతరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో యూరియా కష్టాలు

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. యాప్ విధానం ద్వారా యూరియాను బుక్ చేసుకోవడం కష్టమవుతుండటంతో సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూరియాను యాప్ విధానం ద్వారా అందించడం రద్దుచేసి మ్యానువల్ పద్ధతిలో అందించాలని రైతుల డిమాండ్. సదాశివ నగర్ మండలం పద్మా జీవాడి ఎక్స్ రోడ్ సొసైటీ ముందు ఆందోళనకు దిగారు. యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుందని, కాంగ్రెస్ నాయకులకు కనుసన్నల్లోనే యూరియా అందజేస్తున్నారని సొసైటీ ముందు నిరసన తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ఏ ఒక్క సొసైటీలో యూరియా దొరకడంలేదు.

## రూ.65 కోట్లతో జోగిపేట రూపురేఖలు మారనున్నాయి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో మున్సిపాలిటీ అభివృద్ధిసమావేశంలో అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి**






**అందోలు, జూన్ 8, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జోగిపేట పట్టణంలోని వార్డు నంబర్లు 1, 2, 3, 9, 20లకు సంబంధించిన వార్డు సమావేశం సోమవారం మార్కెట్ గంజ్‌లో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. త్వరలో రూ.65 కోట్ల నిధులతో జోగిపేటలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్-జోగిపేట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు మంత్రి స్వయంగా ప్రతి వార్డులో పర్యటించి ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, పట్టణాభివృద్ధి విషయంలో ఎలాంటి వెనకడుగు ఉండదని స్పష్టం చేశారు. వైస్ చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ.. జోగిపేట మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో సర్పంచ్‌గా కృష్ణారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని గుర్తు చేశారు. ఆయన దూరదృష్టి, ప్రణాళికాబద్ధమైన ఆలోచనలు పట్టణాభివృద్ధికి దోహదపడుతున్నాయని కొనియాడారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్‌గా ఆయన నాయకత్వంలో, మంత్రి ఆశీస్సులతో అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ తిరుపతి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్, కొాషికే రాజశేఖర్, మర్రి అరుణకుమారి, హన్మంత్‌రావుపేట శోభారాణి, సిబ్బంది కె.బిక్షపతి, మెప్మా టీఎంసీ లక్ష్మీనారాయణ, వార్డు అధికారులు కావ్యారెడ్డి, వర్షిణి, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోరంత అనుమతి.. కొండంత దందా! కొండాపూర్ పెద్ద చెరువులో అక్రమ మట్టి మాఫియా





**రైతులకు దక్కని నల్లమట్టి.. ఇటుక బట్టీలపాలు! కొండాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు.**

**కొండాపూర్ 'పెద్ద' చెరువులో.. పెద్ద ఎత్తున మట్టి దోపిడీ!**

**చెరువును మింగేస్తున్న మట్టి మాఫియా.. పట్టించుకోని అధికారులు!**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. 'గోరంత అనుమతితో కొండంత దందా' సాగిస్తూ.. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తోంది. రైతుల పొలాలకు చేరాల్సిన నల్లమట్టిని.. ఇటుక బట్టీలకు తరలిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. అధికారులు నాలెడ్జ్ ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్వే నంబర్ 536 లో ఉన్న ఈ చెరువు నుంచి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అనుమతితో పరిమితంగా మట్టి తవ్వకాలు జరపాల్సి ఉంది. కానీ, ఇక్కడ సీన్ రివర్స్ అయింది. నిబంధనల ప్రకారం కేవలం ఒకటిన్నర (1.5) మీటరు లోతు వరకు మాత్రమే తవ్వకాలు చేయాలి. కానీ లాభాల కక్కుర్తితో ఏకంగా ఆరు మీటర్ల లోతు వరకు గోతులు తవ్వేస్తూ.. చెరువు ఉనికికే ప్రమాదం తెస్తున్నారు. సుమారు 50 వేల క్యూబిక్ మీటర్లకే పర్మిషన్ ఉన్నా.. అంతకు మించి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం పగటి పూట మాత్రమే మట్టి రవాణా చేయాలనే రూల్స్ ఉన్నా.. ఇక్కడ పగలు, రాత్రి అనే తేడా లేకుండా భారీ హిటాచీలు, టిప్పర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ముఖ్యంగా కొండాపూర్ నుంచి తొగర్పల్లి మార్గంలో వందలాది టిప్పర్లు ఓవర్ లోడ్‌తో నడుస్తుండటంతో రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో సాధారణ వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల పొలాల్లో వేసి పంటల దిగుబడి పెంచాల్సిన నల్లమట్టిని.. వ్యాపార అవసరాల కోసం ఇటుక బట్టీలకు అమ్ముకుంటూ కొందరు వ్యాపారులు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ జూన్ 08:-** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సమగ్రంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ డివిజన్లు మరియు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 70 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో కలెక్టరేట్‌లో 27, సంగారెడ్డి డివిజన్‌లో 17, ఆందోల్ డివిజన్‌లో 5, నారాయణఖేడ్ డివిజన్‌లో 11, జహీరాబాద్ డివిజన్‌లో 10 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. అంతకుముందు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రయోజనాలు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దాని ప్రాధాన్యత, అలాగే అతిసార వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ఎన్యుమరేషన్ నిర్వహణ సాఫీగా జరగాలి

## ఈఆర్వోలు, పోలీసుఅధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలిబీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





**ప్రజా జ్యోతి సంగారెడ్డి, జూన్ 08:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఈఆర్వోలు పాల్గొన్నారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటింటి ఎన్యుమరేషన్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయం, భద్రతా చర్యలు తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జూన్ 25 నుండి జులై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి అవసరమైన వివరాలను సేకరించడంతో పాటు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి స్వీకరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం 2002 తర్వాత మళ్లీ ఇప్పుడు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని, నవీకరించిన ఓటరు జాబితా ఎంతో ముఖ్యమని అన్నారు. ఎన్యుమరేషన్ కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించడంతో పాటు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో జూన్ 25 నుండి జులై 24 వరకు



ఇంటింటి ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామ సభల ద్వారా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్, సంగారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. బీఎల్‌వోలు, బీఎల్ఏల పేర్లు, ఫోన్ నంబర్ల వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు అందజేయడంతో పాటు, పోలీసు అధికారుల సంప్రదింపు వివరాలను కూడా బీఎల్‌వోలకు అందజేస్తామని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత , పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2015 నుండి ఈరోజు వరకు కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించడంలేదు : బీఆర్ఎస్ క్రిశాంక్

**హైదరాబాద్** హిట్లర్ నాకు స్ఫూర్తి అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. హిట్లర్ హంతక బృందం స్ఫూర్తితోనే హైడ్రాను ఏర్పాటు చేసానని చెప్పాడు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో పేదల ఇళ్ల కూల్చివేతలను పోల్చుతున్నాడని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి క్రిశాంక్ ఆరోపించారు. హిట్లర్ చేసిన తప్పులకు జర్మనీ ప్రజలు ఇప్పటికీ క్షమాపణ చెబుతూనే ఉన్నారు.. అలాంటి వ్యక్తి రేవంత్ రెడ్డికి స్ఫూర్తి అంట? ఇవాళ దాన్ని ప్రశ్నించినందుకు కేసులు పెడుతున్నారు. మాట్లాడింది రేవంత్ రెడ్డి అయితే మా మీద కేసులు ఏంది.. కేసు వేయాల్సింది రేవంత్ రెడ్డి మీద కదా? ట్వీట్ చేసిన వాళ్ల మీద కేసు పెడితే ఎక్స్ వాళ్ళు వాళ్లకు సమాచారం ఇవ్వొద్దని పోలీసులు నోటీసులో పేర్కొన్నారు.. సమాచారం ఇస్తే దేశం వదిలి పారిపోతాం అంట. ఇది కాదా అసలైన హిట్లర్ పాలన అని ప్రశ్నించారు..

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్కు వ్యతిరేకంగా సొంత పార్టీకి చెందిన మరో ఎంపీ బ్యానర్లు కట్టిస్తున్నాడు. 2015 నుండి ఈరోజు వరకు కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి నుండి బీజేపీ నామినేటెడ్ సభ్యులను నియమిస్తుంది, ఈరోజు వారిలో వారే గొడవలు పడుతున్నారు. మా కంటోన్మెంట్ అంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఈటెల రాజేందర్ గారని నిలదీసారు.

# వైభవంగా భీరప్ప కళ్యాణ మహోత్సవాలు. నిర్వహించడం జరిగింది.సర్పంచ్ సాయిలు మాసనపల్లి



**కల్హే ర్. 8.జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం మాసన్పల్లిలో భీరప్ప కామరతిల కళ్యాణ మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాలలో మంద పోచమ్మకు బోనం, మైల్ బోనం, గద్దె బోనం సమర్పణలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం సమయంలో ఇళ్లపై సరుగు చల్లడం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం లర్గం బోనం నిర్వహించి అనంతరం భీరప్ప మరియు కామరతిల వారి కల్యాణం చెప్పారు. చేపట్టారు.గ . మందపై సరుగు చల్లడంతో ఉత్సవాలకు ప్రత్యేక శాంతి, పావ నత దొరికింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు నిశ్చితంగా, ఆచార పద్ధతులకు అనుగుణంగా ఘనంగా జరిగినట్లు పేర్కొన్నారు.

# ముషీరాబాద్ లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు

**హైదరాబాద్ :** మృగశిర కార్తె సందర్భంగా నగరంలోని అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు కొనసాగాయి. స్థానికులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున మార్కెట్కు తరలివచ్చి చేపలు కొనుగోలు చేశారు .దీంతో మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము రెండు గంటల నుంచి వ్యాపారాన్ని ప్రారంభించారు. మృగశిర కార్తె సోమవారం రావడం వల్ల అమ్మకాలు కొంత తగ్గాయని స్థానిక గంగపుత్ర సంఘం నాయకుడు జీ. ప్రసాద్ తెలిపారు. కొనుగోలుదారులు మోసపోకుండా తూనికల కొలతల శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారుపోలీసులు

# అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శు భాకాంక్షలు

**హైదరాబాద్ :** వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు. కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు